# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 87 | వరంగల్ | శనివారం, 13 డిసెంబర్ 2025 | పేజీలు : 03










# మిన్నంటిన కాంగ్రెస్ ప్రచారం

- ప్రచారంలో అభ్యర్థిని పుష్పలీల నాగయ్య గౌడ్ జోరు
- కత్తెర గుర్తుకు ఓటేస్తే అండగా ఉంటామని భరోసా
- ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తల జోష్
- పాలకుర్తి అభివృద్ధికి పట్టం కట్టండి



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** సర్పంచి ఎన్నికల పోరులో కాంగ్రెస్ అభ్యర్థులు పాలకుర్తిలో ప్రచారంతో దూసుకెళ్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా తిరుగుతూ గడపగడపకు వెళుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది.. అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని వివరిస్తున్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహకారంతో అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని నమ్మి ఓటేయాలన్నారు. సర్పంచి అభ్యర్థి కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ ఓటర్లను పదేపదే అభ్యర్థిస్తున్నారు. పుష్పలీల మాట్లాడుతూ.. గ్రామంలో మిగిలిపోయిన నిరుపేదలకు ఇల్లు, అరులైన వారికి పింఛన్లు, మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పేరుకుపోయిన సమస్యలను శాశ్వతంగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తానన్నారు. పాలకుర్తి ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అమ్మగాని కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ కోరారు.








## 71 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు

- ఎన్నికల విధులకు గైర్హాజరు కావడంపై కలెక్టర్ సీరియస్
- సంజాయిషీ ఇవ్వాలన్న రిజ్వాన్ బాషా


2 లో


# పోలింగ్ కేంద్రాలు సందర్శన



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలంలో మూడవ దఫాలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పాలకుర్తి సిఐ జానకి రామ్ రెడ్డి పాలకుర్తి మండలంలో ఎన్నికలు జరిగే పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. అక్కడ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి సిఐ మాట్లాడుతూ పాలకుర్తి మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటట్లు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఆయన వెంట ఎస్సై దూల పవన్ కుమార్ ఉన్నారు.



# ఆశీర్వదించండి.. గెలిపించండి

- ఎల్లవేళలా అందుబాటులో ఉంటా
- ప్రజాక్షేత్రంలో విద్యావంతురాలుగా ముందుంటా
- వాల్మీడిలో తాళ్ల సంధ్య జోరు ప్రచారం



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** మండలంలోని వలిమిడిలో సర్పంచి అభ్యర్థిని తాళ్ల సంధ్య ఇంటింటి ప్రచారంలో రాకెట్ స్పీడ్ లాగా దూసుకెళ్తున్నారు. గడపగడపకు వెళుతూ బొట్టు పెడుతూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఆమె వెంట గులాబీ దళంతో పాటు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలొచ్చి మద్దతుగా నిలుస్తున్నారు. ఓటేసి గెలిపిస్తే ఐదేళ్లపాటు ఇంటి సభ్యుల్లో ఒకరిగా ఉంటూ కష్టసుఖాల్లోనూ పాలుపంచుకుంటామని ప్రజలను కోరుతున్నారు. కష్టపడే మనసత్వం వయస్సు ఉంది కాబట్టే మీ ముందుకు వచ్చానని వివరిస్తున్నారు. ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఊరంతా తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.







# చెన్నూరు గడ్డకు సేవ చేయడమే తన లక్ష్యం

- గెలిపిస్తే అభివృద్ధికి మారుపేరుగా మారుతా ..
- వినూత్న ప్రచారంలో కారుపోతుల వేణు

**పాలకుర్తి వాణి, చెన్నూరు :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు సర్పంచ్ అభ్యర్థి కారుపోతుల వేణు వినూత్న ప్రచారంతో ముందుకు సాగుతున్నారు. ఇంటింటా ప్రచారంతోపాటు కూలి పని చేసే వారి దగ్గరికి నేరుగా వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. గెలిపించాలని కోరుతున్నారు. తమది రాజకీయ కుటుంబం అని గెలిపిస్తే ఐదేళ్లపాటు కూలిగా మారి అభివృద్ధి పనులు చేస్తానని హామీలు ఇస్తున్నారు. ఇంటి సభ్యుడిగా కష్టసుఖాల్లోను పాలుపంచుకుంటానని భరోసా ఇస్తున్నారు. రెండు బంధాలను కలిపే ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతున్నారు. స్థానిక నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.











# గడప గడపకు కాంగ్రెస్

- అధికార పార్టీకి ఓటేద్దాం..అభివృద్ధికి బాటేద్దాం..
- పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ


**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జిట్టబోయిన రమ్య ప్రశాంత్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బొమ్మెర గ్రామపంచాయతీ ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటా గడపగడపకు వెళుతూ బొట్టు కార్యక్రమంలో పాల్గొని, మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి గెలిపించండి అని కోరుతూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు అమలు చేయలేని ఘనత కెసిఆర్ కె దక్కుతుందన్నారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించాలన్న కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు.రమ్యప్రశాంత్ ఉంగరం



గుర్తుకే మన ఓటు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు,మహిళలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# 71 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు

**పాలకుర్తి వాణి, జనగామ :** ఎన్నికల విధులకు గైర్హాజరైన 71 మంది అంగన్వాడీ, SGt, ఇతర ఉపాధ్యాయులు, అధికారులకు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా.. మొదటి విడత ఎన్నికల విధులకు 71 మంది అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం అందించకుండా గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు.ఎన్నికల విధులు చాలా కీలకమని, వీటికి హాజరు కాని 71 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, వీరిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవద్దో వెంటనే సమాధానం ఇస్తూ... రెండవ విడత ఎన్నికల విధులను కేటాయించిన సంబంధిత ఎంపీడీఓ దగ్గరికి వెళ్లి రిపోర్ట్ చేయడం తో పాటు.. సంజాయిషీ రిపోర్ట్ ని ఎంపీడీఓ ద్వారా తమకి పంపించాలని ఆదేశించారు.





# స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి లో పదో తరగతి ఫ్రెండ్స్ కమ్మగాని సరిత వాళ్ళ భర్త కమ్మగాని సోమన్న 4న తాట్టి చెట్టుపై నుంచి పడి చనిపోయాడు. వారి కుటుంబానికి టెన్త్ ఫ్రెండ్స్ కలిసి వారికి రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో ఎండీ.బిపాషా, కమ్మగాని మానస, మచ్చ సునీల్, మారం రవికుమార్ తదితరలు పాల్గొన్నారు.

# ఉవ్వెత్తున బీఆర్ఎస్ ప్రచారం


- వీధులు, వార్డుల్లో గడప గడపకు ప్రచారం
- ఓటెయ్యాలని విజయ నాగన్న గౌడ్ అభ్యర్థన
- సీనియర్ నేతలతో కలిసి పాలకుర్తిలో ప్రచారం

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** పాలకుర్తి సర్పంచ్ అభ్యర్థి కమ్మగాని విజయ నాగన్న గౌడ్ ఇంటింటా ప్రచారంతో ముందుకెళ్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచారంలో నిమగ్నమయ్యారు. మహిళలు, సీనియర్ నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి ఓట్లేయాలని కోరారు. బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపిస్తే సమస్యల పరిష్కారంలో ముందుంటానని హామీల వర్షం కురిపిస్తున్నారు. ప్రధాన రోడ్డుపై ప్రచారం జోరుగా సాగగా రహదారులు గులాబీమయంగా మారాయి. మహిళలు పెద్దసంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.












# తొలి ఫలితాలతో జోరుగా కాంగ్రెస్ ప్రచారం












- అభ్యర్థులను గెలిపించాలని యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి అభ్యర్థన
- స్థానిక సమరంలో కార్యకర్తలే పార్టీకి బలం

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** సర్పంచి ఎన్నికల తొలివిడత ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో మరింతగా దూసుకెళుతోంది. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి నియోజకవర్గంలోని తొర్రూరు పెద్దవంగర, పాలకుర్తి, దేవరుప్పల, కొడకండ్ల మండలాల్లో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. పల్లెల్లో పర్యటిస్తూ సర్పంచ్ అభ్యర్థులను ఓటేసి గెలిపించాలని కోరారు. అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గెలిస్తే పల్లెలు మరింతగా అభివృద్ధి చెందుతాయని వారు తెలిపారు. కళాకారుల ప్రదర్శనలు, బృందం సభ్యుల ఆటపాటలతో ప్రచార హోరు మరింత ఉత్సాహంగా సాగింది. యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ప్రసంగాలతో ప్రజలు హోరెత్తారు. నినాదాలతో దద్దరిల్లాయి.





Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341